జీఐఎస్ సర్వే పారదర్శకంగా చేయాలి

చందానగర్‌లో సర్వేను పరిశీలిస్తున్న అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్

కొండాపూర్, ఆగస్టు 17: జీహెచ్ ఎంసీ, జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సర్వేను శనివారం చందానగర్‌లోని గౌతమీనగర్‌లో అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(జీఐఎస్) ద్వారా చేపట్టిన సమగ్ర ఆస్తుల సర్వేతో నగర నిర్వహణ మెరుగుపడుతుందన్నారు. సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. సర్వే పూర్తి పారదర్శకంగా కొనసాగించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో చందానగర్ కార్పొరేటర్ మంజులారఘునాథ రెడ్డి, సర్కిల్ ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కూకట్‌పల్లి అభివృద్ధికి కృషి

ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 17 : కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ, మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీశ్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. కూకట్‌పల్లిలో ప్రజా సమస్యలను జిల్లా మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని, పేదలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తానని తెలిపారు.

శాఖల సమన్వయ లోపంతో ఇబ్బందులు

- అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



మంత్రి శ్రీధర్‌బాబును సన్మానిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్

మియాపూర్ , ఆగస్టు 17 : శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం నెలకొన్నదని తద్వారా ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ విన్నవించారు. శనివారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, కాంగ్రెస్ నేత రఘునాథ్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గాంధీ మంత్రి శ్రీధర్‌బాబును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను విన్నవించారు. చేపట్టాల్సిన పనులను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వందలాది ఐటీ పరిశ్రమలు నెలకొన్న నియోజకవర్గంలో రహదారుల మరమ్మతులు పూర్తి చేయాలని కోరారు. ప్రధానంగా పలు ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయ లోపం నెలకొన్నదని, ఫలితంగా పనుల్లో పురోగతి ఉండటం లేదని, వీలైనంత త్వరగా అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేయాలని విన్నవించగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

సుందరీకరణ పూర్తితో ఆహ్లాదకరంగా బక్షికుంట చెరువు

బక్షికుంటచెరువును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, లేక్స్ కమిషనర్ శివకుమార్ నాయుడు, కార్పొరేటర్ మంజులారెడ్డి

కొండాపూర్ : ఫెనోమ్ పీపుల్ ఐటీ సంస్థ సీఎస్ఆర్ నిధులతో బైరీ ఫౌండేషన్ సుందరీకరించిన బక్షికుంట చెరువును శనివారం ప్రారంభించారు. లేక్‌మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్, లేక్స్ కమిషనర్ శివకుమార్ నాయుడు, ఫెనామ్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ మహే బైరెడ్డి, సీఓఓ హరి బైరెడ్డి, చందానగర్ కార్పొరేటర్ మంజులా రఘునాథరెడ్డితో కలిసి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సుందరీకరణ పనులతో బక్షికుంట చెరువుకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. గతంలో మురికి నీటితో ఉండేదని, సుందరీకరణ పనుల అనంతరం స్వచ్ఛమైన నీటితో కళకళలాడుతుందన్నారు. స్థానికులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందిస్తుందన్నారు. కార్యక్రమంలో సేల్స్‌ఫోర్స్ ఐటీ సంస్థ ప్రతినిధులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించడం అభినందనీయం

ఆక్వాటిక్ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థి తేజస్‌కుమార్‌ను సన్మానిస్తూన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 17 : విద్యార్థులు అంతర్జాతీయ, జాతీయ క్రీడాపోటీల్లో రాణించడం అభినందనీయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. భువనేశ్వర్‌లో ఇటీవల జరిగిన జూనియర్ ఆక్వాటిక్ పోటీల్లో ఫిరోజ్‌గూడకు చెందిన తేజస్‌కుమార్ 50, 100 మీటర్ల బటర్‌ఫ్లై విభాగంలో రెండు కాంస్య పతకాలు, 200 మీటర్లు బటర్ ఫ్లై విభాగంలో సిల్వర్ మెడల్స్ సాధించాడు. శనివారం కూకట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో పతకాలు సాధించిన తేజస్‌కుమార్‌ను ఎమ్మెల్యే కృష్ణారావు సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూకట్‌పల్లికి చెందిన విద్యార్థి తేజస్‌కుమార్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడం సంతోషకరమని, భవిష్యత్‌లో మరిన్ని పథకాలు సాధించి ఖ్యాతిని పొందలన్నారు. నియోజకవర్గంలో క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేశామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మున్సిపల్ మాజీ చైర్మన్ కేఎం పాండుకు నివాళి

కుత్బుల్లాపూర్ విలేజ్‌లో కేఎం పాండు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, తదితరులు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 : కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తండ్రి కేఎం పాండు జయంతి వేడుకలు కుత్బుల్లాపూర్‌లో శనివారం నిర్వహించారు. గ్రామంలోని సీనియర్ వెల్ఫేర్ అసోషియేషన్ హాల్‌లో దివంగత కేఎం పాండు విగ్రహానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పూలమాల వేసి నివాళ్లుర్పించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు నర్సింహారెడ్డి, మల్లేశం, బల్వంత్‌రెడ్డి, మురళిగౌడ్, నరహరిగౌడ్,లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

నృత్య ప్రదర్శనలిస్తున్న కళాకారులు

కొండాపూర్, ఆగస్టు 17 : వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా శనివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురు కళాకారులు కూచిపూడి నృత్య ప్రదర్శనలతో సందర్శకులను ఆకట్టుకున్నారు. కూచిపూడి నృత్యకారిణి పావని శ్రీలత శిష్యబృందం ఆనందనర్తన,మీనాక్షి పంచరత్న, ఆలోకయే అంశాలను ప్రదర్శించగా, మహంకాళి సూర్యనారాయణశర్మ శిష్య బృందం వాతాపి గణపతి, భామాకలాపం, ఒకపరికొకపరి, మాధవ కేశవ,మహిషాసుర మర్ధిని, గోవిందా గోవిందా, కృష్ణం కలయసఖి, మానస సంచారధారి, శివస్తుతి అంశాలపై నర్తించి ఆకట్టుకున్నారు.

క్యాగింగ్, డ్రగ్స్ నియంత్రణ అందరి బాధ్యత

సదస్సు నిర్వాహకులకు జ్ఞాపికలు అందజేస్తున్న మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఏసీపీ రాములు

కుత్బుల్లాపూర్,ఆగస్టు 17 : శాంతియుత సమాజ నిర్మాణానికి క్యాగింగ్, డ్రగ్స్ నియంత్రణ ఆవశ్యకమని, ఇది అందరి బాధ్యత అని మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి అన్నారు. శనివారం మల్లారెడ్డి యూనివర్సిటీ మహిళా కళాశాలలో డ్రగ్స్ నియంత్రణ, క్యాగింగ్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ విద్యా ప్రాంగణాలు దేవాలయాలతో సమానమని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ పాటించి, ఇతరుల స్వేచ్ఛను హరించరాదని సూచించారు. డ్రగ్స్ బారిన పడకుండా చదువుకుని ఉన్నత శిఖిరాలు అధిరోహించాలని సూచించారు. డ్రగ్స్, క్యాగింగ్‌పై ఎలాంటి సమాచారం తెలిసినా 100కు డయల్ చేసి తెలుపాలని సూచించారు. సదస్సులో పేట్ బషీరాబాద్ డివిజన్ ఏసీపీ రాములు, సీఐ విజయ్‌వర్ధన్, ఎస్ఐ ప్రవీన్‌కుమార్‌తోపాటు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే భారీ జరిమానా

సమావేశంలో మాట్లాడుతున్న కూకట్‌పల్లి జడ్సీ అపూర్వ్ చౌహాన్

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 17 : బహిరంగ ప్రదేశాల్లో చెత్త, ఇతర వ్యర్థాలను వేస్తే రూ. 50వేల జరిమానా విధించాలని జడ్సీ అపూర్వ్‌చౌహాన్ అధికారులను ఆదేశించారు. శనివారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ఐదు సర్కిళ్ల ఏఎంహెచ్‌ఓలు, రాంకీ ప్రతినిధులతో జడ్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ... కూకట్‌పల్లి సర్కిల్‌లో వందశాతం స్వచ్ఛత సాధించేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలన్నారు. కాలనీలు, బస్తీల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛ ఆటోను పంపించాలని, చెత్తను, వ్యర్థాలను స్వచ్ఛఆటోలోనే వేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రైవేట్ ఆటోలు, స్వచ్ఛ ఆటోల వారు.. రోడ్డు పక్కన ఖాళీ స్థలాల్లో చెత్తను, వ్యర్థాలను పారబోస్తే వారికి రూ.50 వేల జరిమానా విధించాలన్నారు. ప్రజలు ఎవరైనా రోడ్డు పక్కన చెత్త వేస్తే రూ.1000 జరిమానా విధించాలన్నారు. కాలనీలు, బస్తీల్లో ఖాళీ స్థలాల చుట్టూ ప్రహరీ నిర్మించుకునేలా యజమానులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని, స్వచ్ఛ హైదరాబాద్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. సమావేశంలో ఎస్‌డబ్ల్యూఎం డీసీ మోహన్‌రెడ్డి, ఏఎంహెచ్‌వోలు, రాంకీ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్

భూగర్భడ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం

అల్లాపూర్,ఆగస్టు 17; అల్లాపూర్ డివిజన్‌లో సమస్యలను ఎప్పటిప్పుడు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ సబీహాబేగం ప్రజలకు సూచించారు. డివిజన్ పరిధి గాయత్రినగర్‌లో నెలకొన్న భూగర్భ డ్రైనేజీ సమస్యను అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొత్త పైపులైన్ వేయాలని అధికారులకు సూచించారు.

బీజేపీ కోకన్వీనర్ శివాజీరాజ్ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 : బీజేపీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కోకన్వీనర్ శివాజీరాజ్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. కొంపల్లి మున్సిపాలిటీ పార్టీ శ్రేణులు, కౌన్సిలర్లతో కలిసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలవగా శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు విక్రమ్‌రెడ్డి, సత్తీశ్‌సాగర్, కార్పొరేటర్ శేషగిరిరావు, కౌన్సిలర్లు రాజిరెడ్డి, మల్లికార్జున్, సెన్సార్ బోర్డు సభ్యురాలు సరితారావు పాల్గొన్నారు.

వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ సత్యనారాయణరావు, మేనేజర్ సునంద

దుండిగల్,ఆగస్టు 17 : వీధి కుక్కల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణ రావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లపూర్‌లో శనివారం బ్లూ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో కలిసి మున్సిపల్ సిబ్బంది 12 వీధికుక్కలను పట్టుకున్నారు. అనంతరం వాటిని స్టెరిలైజేషన్ కేంద్రానికి పంపించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వీధి కుక్కల నివారణ చర్యలలో భాగంగా బ్లూ క్రాస్ సొసైటీ వారితో మున్సిపాలిటీ ఒప్పందం చేసుకుందని, వారు వీధి కుక్కలను తీసుకెళ్లి పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేసి, యాంటిరేబీస్ టీకా వేసి వదిలిపెట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో బ్లూ క్రాస్ సొసైటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కాగా రానున్న వారం రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మున్సిపాలిటీ మాన్‌సూన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ కే.సత్యనారాయణ రావు సూచించారు. మున్సిపాలిటీ మేనేజర్ సునంద, ఇంజినీర్ సాత్విక్, బిల్‌కలెక్టర్లు, వార్డు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన అన్నమాచార్య స్వరార్చన

మాదాపూర్, ఆగస్టు 17: మాదాపూర్‌లోని అన్నమాచార్య భావనా వాహినిలో శ్రీ వేంకటేశ్వర స్వామి సంకీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు ఆధ్వర్యంలో శనివారం అన్నమాచార్య భావనా వాహిని విద్యార్థులు, వర్ధమాన కళాకారులతో సంగీత, నృత్యార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శోభరాజు కళాకారులకు జ్ఞాపికలు అందజేసి శాలువాతో సత్కరించారు.

రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు

బాలానగర్, ఆగస్టు 17 : రాఖీ పండుగను పురస్కరించుకొని శనివారం ఈశ్వరి విశ్వవిద్యాలయం బ్రహ్మకుమారీలు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్‌కు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. DISTRICT JUDGE : MEDCHAL-MALKAJGIRI DISTRICT :: AT MEDCHAL
O.S.No. 115 of 2023

Between:
Boddula Sitharam & others ...Plaintiffs
AND
Boddula Laxman Rao & others ...Defendants
To
1. Boddula Laxman Rao, S/o. Late Boddula Venkataiah, Aged about 45 years, Occ: Business,
2. BoddulaRaju @ Megha Raju, S/o. Late B.Venkataiah, Aged about 37 years, Occ: Business,
3. Smt. Kamala, D/o. Late Boddula Venkataiah, Aged about 39 years, Occ: Housewife, 1 to 3 are R/o. H.No. 6-130, Nehrunagar, Gajularamaram, Quthbullapur (M), R.R. District.

Please take notice that the above named Plaintiffs filed the above O.S.No. 115 of 2023 against all of you and the M.R.O., Gandimaisamma (M) to for Partition and separate possession of suit schedule property and to declare the wrong entries of late B.Venkataiah in Revenue Records as Null and Void before this Court and the matter is posted to 30-08-2024 for your appearance and counter if any. Hence, you are hereby required to appear before this Court on 30-08-2024 at 10-30 A.M. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits.

SCHEDULE OF PROPERTY
All that part and parcel of land in Sy.No. 166/17 (New), 166/E (Old), admeasuring 4-00 Acres, situated at Bowrampet (V), Dundigal-Gandi Maisamma Mandal & Municipality, Medchal-Malkajgiri Dist., bounded by:- North: Land of Sy.No. 166/18, South: Land of Sy.No. 166/16, East: Land of Sy.No. 166/12, West: Land of Sy.No. 166/1.

// By order of the Court //
AJAY KUMAR BOBBALA, Advocates
30-57/5, Ganeshnagar, Old Safilguda, Malkajgiri, Hyderabad, **Cell: 9550703060.**

హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

- కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై వెల్లువెత్తిన నిరసనలు
- ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానల ఆధ్వర్యంలో ర్యాలీలు

కూకట్‌పల్లిలో నిరసన ర్యాలీలో పాల్గొన్న రామ్‌దేవ్‌రావు వైద్యశాల డాక్టర్లు, విద్యార్థులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 17 : కోల్‌కత్తా మెడికల్ కళాశాలలో పీజీ వైద్య విద్యార్థిని హత్యాచార ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని రామ్‌దేవ్‌రావు వైద్యశాల సీఈవో ఎన్.యోబు డిమాండ్ చేశారు. శనివారం కూకట్‌పల్లి రామ్‌దేవ్‌రావు వైద్యశాల ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించి వైద్య విద్యార్థినికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యురాలిపై పాశవికంగా హత్యాచారం జరగడం బాధకరమని, దోషులను గుర్తించి ఉరి తీయాలన్నారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ అర్చన, వైస్ ప్రిన్సిపాల్ సెలీనా, డాక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

- ఐఎంఏ కూకట్‌పల్లి శాఖ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీలోని ర్యాలీ చేపట్టారు. గాంధీ విగ్రహం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు గుంటి మధుసూదన్, సంపత్‌రావు, రంగారావు, రవికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అత్యంత హేయమైన చర్యని, నిందితులను కఠినంగా శిక్షించాలని సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ నాయకురాలు ప్రమీల డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆమె కోరారు.

కేర్ దవాఖానలో ఓపీ సేవలు నిలిపివేత

శేరిలింగంపల్లి : కోల్‌కతాలో యువ వైద్యురాలిని హతమార్చిన హంతకులను వెంటనే శిక్షించాలని గచ్చిబౌలిలోని కేర్ దవాఖానలో శనివారం వైద్య బృందం ఓపీ సేవలను నిలిపివేసి నిరసన తెలిపింది. కార్యక్రమంలో వైద్యులు నవీన్ చంద్, శైలజ,అభినయ, వినోద్, దీపిక, పీపీ శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో..

కొండాపూర్ : వైద్య విద్యార్థినిపై హత్యాచారం చేసిన దోషులను వెంటనే శిక్షించాలని హైటెక్‌సిటీలోని మెడికవర్ దవాఖాన వైద్యులు ఓపీ సేవలను నిలిపివేశారు. దవాఖాన వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సుచిత్రలో ఐఎంఏ ఆధ్వర్యంలో ..

కుత్బుల్లాపూర్ : కోల్‌కతాలో పీజీ వైద్యురాలిపై జరిగిన హత్యాచారంపై నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం కొంపల్లి ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులు సుచిత్ర నుంచి జీడిమెట్ల గాంధీ విగ్రహం వరకు ప్లకార్డులు పట్టుకొని, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. డాక్టర్ ఎంఎస్.రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు, డా.వంశీకుంబులే, డా.హరికృష్ణ, పీజీ వైద్య విద్యార్థులు, వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల సిబ్బంది పాల్గొన్నారు.

విధులు బహిష్కరణ

దుండిగల్ : పీజీ వైద్య విద్యార్థినిపై జరిగిన అమానవీయ ఘటనపై శనివారం దుండిగల్‌లోని అరుంధతి వైద్యశాలలో డాక్టర్లు ఒక్కరోజు విధులను బహిష్కరించారు. బాధిత కుటుంభానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదరించారు. ఈ సందర్భంగా వైద్యశాల వ్యవస్థాపకులు,మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. వైద్యశాల డీన్ డాక్టర్ ఉదయ్, వైద్యులు జయశ్రీ, బిందు, అపర్ణ, రాజేశ్, శ్యామల, మనీష, నాగు పాల్గొన్నారు.

బాలానగర్ యూపీహెచ్‌సీలో ఓపీ సేవల నిలిపి వేత

బాలానగర్ : జూనియర్ రెసిడెంట్ వైద్యురాలిపై జరిగిన సామూహిక లైంగిక దాడిని నిరసిస్తూ శనివారం బాలానగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది ఓపీ సేవలు నిలిపివేశారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైద్యులు మమత, రాజ్యలక్ష్మి, శ్రీదేవి, రవి, విజయ్, సిబ్బంది పాల్గొన్నారు

కేపీహెచ్‌బీ కాలనీలో గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఐఎంఏ సభ్యులు, డాక్టర్లు

శేరిలింగంపల్లి : గచ్చిబౌలిలోని కేర్ దవాఖానలో ఓపీ సేవలను నిలిపివేసి నిరసన తెలిపిన వైద్య బృందం

మియాపూర్ : నిజాంపేట రోడ్డులో నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్సీ మధు, కార్పొరేటర్లు శ్రీనివాస్‌రావు, శ్రీకాంత్, వైద్యులు

కొండాపూర్ : హైటెక్‌సిటీలోని ర్యాలీ నిర్వహిస్తున్న మెడికవర్ దవాఖాన వైద్యులు

కుత్బుల్లాపూర్ : జీడిమెట్ల విలేజ్‌లో గాంధీవిగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న కొంపల్లి ఐఎంఏ ప్రతినిధులు, పీజీ వైద్య విద్యార్థులు

దుండిగల్ : బాచుపల్లిలోని మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్యులు, వైద్యవిద్యార్థులు

వైద్యురాలిపై హత్యాచారం హేయం..

మియాపూర్ : కోల్‌కతలో వైద్యురాలిపై హత్యాచారం ఘటనను నిరసిస్తూ నిజాంపేట రోడ్డులో హోలిస్టిక్ దవాఖాన ఆధ్వర్యంలో శనివారం నిరసన ర్యాలీ తీశారు. ఎమ్మెల్సీ తాతా మధు, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస్‌రావు, ఉప్పలపాటి శ్రీకాంత్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాంధీకి వినతి

వైద్యురాలిపై హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని శ్రీ హోలిస్టిక్ దవాఖాన వైద్యులు ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం సమర్పించారు. వైద్యురాలిపై హత్యాచారం జరగడం అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి..

పీజీ వైద్య విద్యార్థినిపై హత్యాచార ఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ పాండునగర్ నీలిమా ఆసుపత్రి డాక్టర్లు డిమాండ్ చేశారు. ఇండియన్ మెడికల్ ఆసోసియేషన్ పిలుపుమేరకు శనివారం అసుపత్రి ఎండీ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్లు ప్లకార్డులు ప్రదర్శించారు. డాక్టర్ అనుపమ, నాగరాజు,శ్రీతేజ పాల్గొన్నారు.

మాదాపూర్ : హైటెక్‌సిటీ యశోద హస్పిటల్స్ వద్ద నిరసన తెలుపుతున్న వైద్య సిబ్బంది

బాలానగర్ : వైద్యవిద్యార్థినికి నివాళులర్పిస్తున్న యూపీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది

- బాచుపల్లిలోని మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎంఏఎంఎస్),మమత వైద్యశాలలో వైద్యులు శనివారం ఒక్కరోజు తమ విధులను బహిష్కరించారు. వైద్యవిద్యార్థులతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఏఎంఎస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పువ్వాడ నయన్‌రాజ్, డీన్ డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ పీఎస్‌కే పటేల్, డాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్‌లోని అరుంధతి వైద్యశాల వద్ద నిరసన ప్రదర్శన చేస్తున్న వైద్యులు,సిబ్బంది

రాంగ్ రూట్‌లో వెళ్తున్న వాహనాల సీజ్

మియాపూర్ ట్రాఫిక్ ఠాణా పరిధిలోని మియాపూర్ మెట్రో స్టేషన్ యూ టర్న్ వద్ద పోలీసులు రాంగ్ రూట్ డ్రైవింగ్ నిరోధంపై శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అపసవ్య దిశలో ప్రయాణిస్తున్న 26 బైక్‌లు, 4 ఆటోలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ మాట్లాడుతూ రాంగ్ రూట్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్ఐలు మల్లేశ్, సుభాష్, సిబ్బంది ఉన్నారు.

– మియాపూర్

IN THE COURT OF THE HON'BLE II ADDL DISTRICT AND SESSIONS JUDGE CUM II ADDL. MSJ CUM II ADDL FAMILY COURT:: MEDHCAL-MALKAJGIRI DISTRICT:: AT::MEDCHAL
**O.S.NO. 106 O